జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి


శనివారం 11 అక్టోబర్ 2025 పేజీలు : 14



2 లో..

శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



# హై లెవెల్ వంతెన నిర్మిస్తాం ...

**ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి**

**కూలిన వంతెనను పరిశీలించిన కలెక్టర్**

**హాలియా,అక్టోబర్10(ప్రజా జ్యోతి) :**

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల పరిధిలోని పేరూరు సోమసముద్రం చెరువు అలుగు కింద బాగాన ఉన్న లోలెవెల్ వంతెన గురువారం రాత్రి కూలిపోవడంతో శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. వంతెన దెబ్బతిన్న విషయంపై ఆర్ అండ్ బి అధికారులతో చర్చించారు.వరదల నేపథ్యంలో దెబ్బతిన్న కల్వర్టులు రహదారులకు మరమ్మత్తులు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.40 సంవత్సరాల క్రితం నిర్మించిన వంతెన తెగిపోవడం వలన చుట్టుప్రక్కల ఉన్న ఆరు గ్రామాల ప్రజలు రవాణాకు,రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలిక చర్యలు చేపట్టాలని అలాగే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ అండ్ బి అధికారులతో నూతన బ్రిడ్జి నిర్మాణం పై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ఇట్టి విషయంపై రూట్ మ్యాప్ తయారుచేయాలని అంతేకాకుండా తాత్కాలిక వంతెన ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పుల్లారెడ్డిగూడెం వీర్ల గడ్డ తండా పేరూరు సిల్గాపురం తదితర గ్రామాల కు వెళ్లే రహదారిని అల్వాల అడ్డరోడ్డు మీదుగా కొరివేని గూడెం గ్రామాల మీదుగా మళ్లించిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ పేరూరు...మిగతా 2లో

# యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):



ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాష్ట్ర హై కోర్ట్ ఆదేశాలమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపివేసినందున ఈ నెల 13 (సోమవారం) న ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించదల్చుకున్న వారు సోమవారం వారి దరఖాస్తులను నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సమర్పించవచ్చని స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

**ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి**

**హాలియా,అక్టోబర్10( ప్రజా జ్యోతి)**

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు.శుక్రవారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధి లోని ఆయా గ్రామాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు రూ.4.15 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసించే నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేకపోవడంతో ప్రభుత్వం నిరుపేద కుటుంబాల రోగులకు ఆదుకోవడం కోసమే గత ప్రభుత్వాలు ముఖ్యమంత్రి సహాయనిధి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గంగుల బిక్షం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రూప్ వన్ సాధించిన ఏవో వర్షిత కు సన్మానం

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి) : గ్రూప్ వన్ లో పోలీస్ డిఎస్పీ పోస్టు



ను సాధించిన సంస్థ నారాయణపురం మండల వ్యవసాయాధికారి వర్షితను శుక్రవారం మాజీ ఆదర్శ రైతులు సన్మానించారు. ఆదర్శ రైతులు రాచకొండ రమేష్, పల్లె మల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు ఉప్పల నాగరాజు లు శాలువాతో సన్మానించారు. వ్యవసాయ అధికారిగా పనిచేస్తూనే గ్రూప్ వన్ లో పోలీస్ డిఎస్పి ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

# హై లెవెల్ వంతెన నిర్మిస్తాం ...







(మొదటి పేజీ తరువాయి)

సోమసముద్రం చెరువు అలుగు కింది భాగాన ఉన్న లో లెవెల్ వంతెన పూర్తిగా శిథిలం అవడంతో త్వరలోనే హై లెవెల్ వంతెన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కూలిన వంతెన పరిశీలన అనంతరం ఆర్ అండ్ బి అధికారులతో నూతన హై లెవెల్ ఎంత ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తాత్కాలిక వంతెన నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులు కూలిన వంతెన ప్రదేశంలో ప్రమాదాలు జరగకుండా హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, తహసిల్దార్, రఘు, ఆర్ అండ్ బి ఈ ఈ రాజేందర్, డి ఈ సతీష్, ఏ ఈ సాయి కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ ఎడవల్లి నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ గౌస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం





**కోదాడ టౌన్, అక్టోబర్ 10 ( ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణ పరిధిలోని అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని మండల లీగల్ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జాకీయా సుల్తానా మానసిక దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేసి అనంతరం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో పాటు మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వపరంగా మానసిక దివ్యంగులకు అందవలసిన సదుపాయాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆశ్రమంలో మానసిక విద్యార్థులకు సేవ చేస్తున్న సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య, సీనియర్ న్యాయవాది గట్ల నరసింహారావు, మంద వెంకటేశ్వర్లు, చలం, నాగరాజు, కోర్టు సిబ్బంది, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరూ కలిసి ఓడగొట్టారు..

**కాంగ్రెస్ పార్టీలో తాను చాలా సీనియర్**

**పార్టీ చర్యలతో మనస్తాపం**

**'కష్టకాలంలో నుంచి ఉన్న నన్ను.. ఇప్పుడు పక్కన పెడతారా.**

**నాకు టికెట్ ఇస్తే గెలిచే వాడ్ని**

**అంజన్ కుమార్ యాదవ్ ఆవేదన**

**హైదరాబాద్,**

జూబ్లీహిల్స్ నియోజవర్గం కాంగ్రెస్ టికెట్‌కు సంబంధించి ఆ పార్టీ సీనియర్ అంజన్ కుమార్ యాదవ్ పలు సంచలన వ్యాఖ్యలు చేయడం తీవ్ర రచ్చకు దారి తీసింది. జూబ్లీహిల్స్‌లో నామినేషన్ వేసేందుకు అంజన్ సిద్ధమవడంతో.. పార్టీ హైకమాండ్ వెంటనే రం గంలోకి దిగింది. స్వయంగా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్.. అంజన్ కుమార్ నివాసానికి వెళ్లి బుజ్జగించారు. దీంతో ఆయన కాస్త వెనక్కి తగ్గారు. జూబ్లీహిల్స్ గెలుపు కోసం పని చేస్తానని అంజన్ ప్రకటిం చారు.

## 12 మంది గల్ఫ్ కార్మికులను వెనక్కి రప్పించాల్సిందే..

**గల్ఫ్ పాలసీ, ఎన్ఆర్ఐ పాలసీకి అతి గతి లేదు**

**కాంగ్రెస్ పాలనలో వలసలు మొదలు**

**వలస కార్మికుల ఆవేదనను పట్టించుకోకపోవడం దుర్మార్గం**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తుండటం సిగ్గుచేటు**

**హరీష్ డిమాండ్**

**హైదరాబాద్,**

జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులను వెంటనే స్వదేశానికి తీసుకురావాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 22 నెలలు గడిచినా కాంగ్రెస్ గల్ఫ్ పాలసీ, ఎన్ఆర్ఐ పాలసీకి అతి గతి లేదని విమర్శించారు. కనీసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు దిక్కులేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో వలసలు వాపస్ అయితే.. కాంగ్రెస్ పాలనలో వలసలు మొదలయ్యాని వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది గల్ఫ్ కార్మికులను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది వలస కార్మికుల ఆవేదనను ప్రభుత్వం పట్టిం చుకో కపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా గల్ఫ్ బాధితులకు భరోసా ఇవ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తుండటం సిగ్గుచేట న్నారు. నిర్మల్, కామారెడ్డి, నిజామా బాద్, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన గల్ఫ్ కార్మికులు దేశం కాని దేశంలో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని మాజీ మంత్రి అన్నారు. అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బులు లేక.. కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ఉపాధి, ఉద్యోగాలు కరువై ఎడారి ప్రాంతాలకు వలస పట్టే దుస్థితి వచ్చిందంటూ మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే.. కాంగ్రెస్ పార్టీ వలస కార్మికుల కుటుంబాలను కూడా దారుణంగా వంచించిందని అన్నారు. అభయ హస్తం మేనిఫెస్టోలో గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం అంటూ అనేక హామీలు ఇచ్చింది తప్ప, ఇప్పటి వరకు ఒక్కటీ అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఏడాదిన్నర పాలన తర్వాత గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన అడ్వైజరీ కమిటీ ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. గల్ఫ్ కార్మికులు సంక్షోభంలో ఉంటే ఆ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, గౌరవ సభ్యులు, సభ్యులు ఏం చేస్తున్నట్లని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పిన ఎన్నారైల సంక్షేమ బోర్డు, గల్ఫ్ సంక్షేమ బోర్డులకు అతీ గతి లేదన్నారు. విదేశాల్లో ఉన్న వలస కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేస్తానన్న టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ ఇప్పటికీ దిక్కులేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చొరవ చూపి జోర్డాన్‌లో ఉన్న గల్ఫ్ కార్మికులను వెంటనే తెలంగాణకు రప్పించేందుకు కృషి చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామంటూ మాజీ మంత్రి హరీష్ రావు ట్వీట్ చేశారు.

## డ్రగ్స్ కొన్నా, అమ్మినా ఇక అంతే.. రాచకొండ సీపీ హెచ్చరిక

**హైదరాబాద్,**

: రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. కోటి రూపాయల విలువ చేసే డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ గుట్టు రట్టుపై రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. డ్రగ్స్ అమ్ముతున్న లోకేష్ బరేత్‌ను (26) అరెస్ట్ చేశామని.. అతడు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వాడని తెలిపారు. ఈ కేసులో రెండో నిందితుడు జగదీష్ గుజ్జర్ అని.. అతడు కూడా రాజస్థానికి చెందిన వాడని.. ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. లోకేష్ బరేత్ 10వ తరగతి వరకు చదివి, టెక్స్టైల్ షాప్‌లో సేల్స్ బాయ్‌గా తరువాత డొమినోస్ పిజ్జాలో డెలివరీ బాయ్‌గా పనిచేశాడని తెలిపారు. తరువాత హౌస్ కీపింగ్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేశాడన్నారు. ఉదయ్‌పూర్‌లోని గోల్డెన్ పామ్ హోటల్‌లో మేనేజర్‌గా పనిచేశాడని.. మేనేజ్‌మెంట్ మార్పుల కారణంగా లోకేష్ బరేత్ ఉద్యోగం కోల్పోయినట్లు వెల్లడించారు. ఉద్యోగం లేకపోవడంతో జగదీష్ గుజ్జర్‌ను కలిశాడని.. అప్పటికే జగదీష్ గుజ్జర్ డ్రగ్స్ సరఫరా చేసేవాడన్నారు.

# ఘనంగా ముత్తినేని వీరయ్య వర్మ జన్మదిన వేడుకలు







**కోదాడ టౌన్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):**

తెలంగాణా రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ పుట్టినరోజు వేడుకలు కోదాడ పెరక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్లు అందజేశారు ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేనీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ముత్తినేని వీరయ్య వర్మ భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని మన పెటిక కులంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎల్లపుడు ఆయురారోగ్యాలతో ఉంటూ మన పెటిక కుల ఐక్యతకు అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు ఇట్టి కార్యక్రమంనికి కోదాడ పెటిక హాస్టల్ గౌరవ అధ్యక్షులు పాయిలి కోటయ్య , సూర్యాపేట జిల్లా కోశాధికారి బత్తిని కృష్ణమూర్తి. హాస్టల్ హాస్టల్ మాజీ ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్ధన్ , కోదాడ పెటిక హాస్టల్ సహాయ కార్యదర్శి వనం నాగేశ్వరరావు కోదాడ నియోజకవర్గ పెటిక కుల అధ్యక్షులు బుడిగెం కిరణ్ కుమార్ , అమినాబాద్ మాజీ సర్పంచ్ మూత్తినేని కోటేశ్వర రావు సూర్యాపేట జిల్లా కిసాన్ సెల్లు అధ్యక్షుడు బచ్చు అశోక్ ,వెంకటేశ్వర పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది,

## విద్యార్థులు ఆర్టిఐ(సమాచార హక్కు)చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి**

**మునగాల అక్టోబర్ 10 ప్రజా జ్యోతి**

మునగాల మండలం తాడువాయి గ్రామ పరిధిలోని సెయింట్ ఆన్స్ స్కూల్ నందు మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి విద్యార్థులకు ఆర్టిఐ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఆర్టిఐ చట్టం పై అవగాహన కలిగి ఉండాలని, ఆర్టిఐ యాక్ట్ వల్ల మనం ఎలాంటి హక్కులు పొందవచ్చు అని, గవర్నమెంట్ ఆఫీసర్స్ నుండి, ప్రైవేటు సంస్థలు, గవర్నమెంట్ సంస్థలు నుండి మనకు కావలసిన సమాచారాన్ని ఎలా పొందాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ పెద్దలు విస్మరించవద్దు

### సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య

### రిటైర్డ్ ఉద్యోగుల తుంగతుర్తి మండల అధ్యక్షునిగా సంతోష్



**తుంగతుర్తి, అక్టోబర్ 10,(ప్రజా జ్యోతి):**

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు విస్మరించ వద్దని,సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సీతారామయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోనితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తుంగతుర్తి మండల శాఖ 2025-28 నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీతారామయ్య మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాలుగా రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫ్లమవుతున్నాయని ధ్వజమెత్తారు. తుంగతుర్తి మండల సంఘం నూతన కార్యవర్గంలో అధ్యక్షులు పాలవరపు సంతోష్ కార్యదర్శి గా పులుసు పుల్లయ్య,కోశాధికారి గా మాధవ రావు, అసోషియేట్ అధ్యక్షులు గా ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యక్షులు గా కృష్ణారెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా లక్ష్మమ్మ, జాయింట్ సెక్రెటరీ గా సోమయ్య,ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా విజయమ్మ, పబ్లిసిటీ సెక్రెటరీ గా కర్ణాకర్ జిల్లా కౌన్సిలర్లు గా దాసు, పురుషోత్తం, తదితర కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ బోధన పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుంది..!

### మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఎంఈఓ బాలు

**మిర్యాలగూడ, అక్టోబర్ 10,( ప్రజాజ్యోతి ):**

డిజిటల్ బోధన విధానం పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరిగిందని మిర్యాలగూడ ఎంఈఓ లావూరి బాలు నాయక్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు డిజిటల్ లెర్నింగ్ పై మూడు రోజుల గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ మిర్యాలగూడ మండల విద్యాధికారి లావూరి బాలు కోర్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యార్థులకు ఏ ఐ కృత్రిమమేధస్సు, పైథాన్, ఆడినో, యునో కోడింగ్ ఆధారిత విద్యను అందించడం కోసం ప్రభుత్వం ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ ఈ శిక్షణ విద్యార్థులకు విద్యాబోధనలో ఎంత గానో ఉపయోగపడు తుందన్నారు. పూర్వం పాఠశాలల్లోచదువుకుంటున్న విద్యార్థులకు అప్పటి గురువులు పండ్లు, కాయగూరలు, జంతువులు,పక్షుల గురించి పాఠాలు చెప్పేప్పుడు వాటిని తెప్పించి వారికి చూపించేవారన్నారు. కూడికలు,తీసివేతలు చెప్పేప్పుడు గోలీలు, రాళ్లను తీసుకుని వివరించేవారు. అలా చెబితే పిల్లల మనసుకు హత్తుకుంటుందన్న అంచనాతో అప్పట్లో బోధన కొనసాగేదన్నారు. తర్వాత పుస్తకాలు వచ్చాక ఉపాధ్యాయులు విద్యార్థులకు బాగా వివరిస్తున్నా కొంతమంది పిల్లలు అర్థం చేసుకోలేకపోతున్నారన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు చదవడమే రావడం లేదన్నారు. వీటన్నింటి పరిగణలోకి తీసుకున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ విద్యా విధానాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. ప్రస్తుతం పిల్లల్లో డిజిటల్ పాఠాలు చూడటం, వినడంపై విద్యార్థులు చాలా ఆసక్తి చూపిస్తున్నా రన్నారు. శిక్షణలో రిసోర్స్ పర్సన్ లుగా వై.



మాధవి, డి. ఉమారాణి,పి. జ్యోతి,సువర్ణ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, తావూరియా, ఉపేందర్, ప్రశాంతి,సంతోష్,స్పందన, శ్రీనివాస్ రెడ్డి, పండిత్ రెడ్డి, రాంరెడ్డి, సునంద, పార్వతి,నాగలత,పద్మ, వెంకటమహేశ్వర్,శేఖర్ రెడ్డి,పుష్ప తదిరులు పాల్గొన్నారు.

## హై కోర్టు స్టే పై నిరసన.

**నాగారం అక్టోబర్ 10 ప్రజా జ్యోతి.**

స్థానిక ఎన్నికలలో బి సీ లకు 42 శాతం రిజర్వేషన్ లు నిలిపివేస్తూ హై కోర్టు స్టే ఇవ్వడం పై బి సి ఎస్ సి ఎస్ టి జె ఎ సి ఆద్వర్యం లో శుక్రవారం నాగారం బంగ్లా క్రాస్ రోడ్డు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బి సి ఎస్ సి ఎస్ టి జె ఎ సి జిల్లా కో ఆర్డినేటర్ గైగుల్ల నిరంజన్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బి సి లకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆనాటి నుండి బి సి లకు రాజకీయంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైన అన్ని బి సి సంఘాలు ఏకమై రిజర్వేషన్ ల సాధన కోసం సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లి వీరయ్య సూర రామకృష్ణ కొడారి సతీష్ కాసం సన్నీ తోడుసు గణేష్ కాసం యాకస్వామి సాక వెంకన్న అనంతోజు సందీప్ కొడారి వెంకన్న బెల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉట్లపల్లి లో పిచ్చికుక్కల స్వైర విహారం ..6గురికి తీవ్రగాయాలు







మిర్యాలగూడ, అక్టోబర్ పిచ్చికుక్కలు విహారం చేశాయి 10,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో పిచ్చికుక్కలు విహారం చేశాయి. ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురిని తీవ్రంగా గాయపరిచాయి. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి అందజేస్తున్నారు. మూడు పిచ్చి కుక్కలు గ్రామంలో ఏదేచ్ఛగా విహరిస్తూ వీధులవెంట వెళ్లే వారిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. గ్రామానికి చెందిన కామల్ల మంగమ్మ, షేక్ గౌస్ లు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గమనించిన గ్రామస్తులు కొందరు కర్రలతో పిచ్చికుక్కలను తరిమి వేశారు. దీంతో గ్రామంలో తీవ్ర భయాందోళనలు చోటు చేసుకున్నాయి. ఇంటి నుండి బయటకి రావాలంటే గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామంలో కుక్కల బెడద నివారించాలంటూ గ్రామస్తులు కార్యదర్శి నరేష్ కు ఫిర్యాదు చేశారు. దీంతో పశువైద్యాధికారులతో మాట్లాడి వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ చేయిస్తానని గ్రామ కార్యదర్శి హామీ ఇచ్చారు.

# పత్తి, వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

## కొరినోస్పోరా ఆకుపచ్చ రోగం, పొగాకు లద్దె పురుగు, ఆకుమాడు,ఎండు తెగుళ్లు గుర్తింపు

## శిలీంధ్రనాశిని మందులను తగిన మోతాదులో పిచికారి చేయాలి

**నాంపల్లి, అక్టోబర్,10(ప్రజా జ్యోతి):**

మండలంలోని చిట్టంపహాడ్, దామర గ్రామాలలో మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు బి. వేణుగోపాల్ ఆధ్వర్యంలో కేవీకే కంపా సాగర్ నుండి శాస్త్రవేత్తలు పత్తి మరియు వరి పంటలను సందర్శించడం జరిగింది.పత్తి పంటలో కొరినోస్పోరా ఆకుమచ్చ రోగం ,పొగాకు లద్దెపురుగు ,ఆకుమాడు తెగులు మరియు ఎండు తెగులును గుర్తించడం జరిగింది.

### నివారణ చర్యలు:

ఈ అనుకూల వాతావరణ పరిస్థితులలో మిగతా ప్రాంతాలలోని పత్తి పంటకు సోకే అవకాశం కలదు. కావున రైతులు వర్షాలు కురవడం ఆగిన తర్వాత పత్తి చేలలో వారి పంట పై తెగులు ఆశించే అవకాశం ఉన్నందున వెంటనే రైతులు స్పందించి శిలీంధ్రనాశిని మందులను సూచించిన మోతాదులో పిచికారి చేసుకోవాలని తెలిపారు.ఈ తెగుళు వేడి, తేమ మరియు వర్షాకాల పరిస్థితులలో ఎక్కువగా కనిపిస్తుంది. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు అలాగే వర్షాలు పడి పంటచేలలో తేమ ఎక్కువ కాలం ఉన్నప్పుడు ఈ తెగుళ్ళు సోకే అవకాశం ఉంది. ఆరంభంలో ఆకులపై చిన్న, అసమాన్యమైన గోధుమ-గాఢ గోధుమ రంగు మచ్చలు కనిపిస్తాయి.తీవ్రంగా వచ్చినప్పుడు చిన్న మచ్చలు కలసి పెద్ద మచ్చలుగా మారి ఆకులు ఎండిపోవడానికి దారితీస్తాయి.తెగులు అనుకూల వాతావరణంలో ముందుగానే ఆకులు రాలిపోవడం జరుగుతుంది. తెగులు సోకిన ఆకులు ఎండిపోవడం వల్ల కిరణజన్య సంయోగ క్రియ తగ్గి దిగుబడులు పడిపోతాయి.

అనుకూల పరిస్థితులు

వర్షం లేదా నీరుపారుదల వల్ల ఆకులపై ఎక్కువ సేపు తడిగా ఉండటం.గుబురుగా ఉన్న పంట మరియు గాలి ప్రసరణ తగ్గడం.

నివారణ చర్యలు

మొదటి దఫా (కార్బెండజిమ్మంమాంకోజెబ్) కాంబినేషన్ 2.5 గ్రాములు/ లీటర్ వారం రోజులలో రెండవ దఫా ప్రొపికోనజోల్ 25 ఈసీ, 0.1% (1 మి.లీ/లీటర్)

లేదా(టెబ్యూకోనాజోల్ ం ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్) కాంబినేషన్ 0.6 గ్రాము/ లీటర్ నీటికి కలిపి పంటపై పిచికారీ చేయవలెను.కోరినొస్పోర ఆకు మచ్చ తెగులు నివారణకై మెటిరామ్ ం,పైరాక్లోస్ట్రోబిన్ 3గ్రామ్/లీటరు. ఎండు తెగులు నివారణకు రైతులు మొక్కల అడుగు



భాగాలలో మొదళ వద్ద కార్బెండజిమ్ లీటరు నీటికి రెండు గ్రాములు లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటరు నీటికి మూడు గ్రాముల చొప్పున కలిపి మొక్క మొదళ్ల వద్ద మందు ద్రావణం పోయవలెను. తెగులు సోకిన మొక్కలకే కాకుండా వాటి చుట్టూ ఉన్న ఆరోగ్యవంతమైన మొక్కలకు కూడా ఈ మందు ద్రావణాన్ని మొక్క మొదలు భాగంలో స్ప్రేయర్ నాజిల్ తీసి పోయవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ఎస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ ఎన్.లింగయ్య, కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.చంద్రశేఖర్, ప్లాంట్ పెథాలజిస్ట్ డాక్టర్ వి. దివ్యరాణి, మండల వ్యవసాయ అధికారి బండారు శివ ,వ్యవసాయ విస్తరణ అధికారులు నాంపల్లి సాయి కుమార్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని ముస్లింల ప్రార్థనలు



**తుంగతుర్తి, అక్టోబర్ 10,(ప్రజా జ్యోతి):**

ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని శుక్రవారం మండల కేంద్రంలో మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు అనంతరం దువా చేశారు. ఈ సందర్భంగా మసీదుఏ నూర్ మౌలానా అబ్దుల్ ఆహాద్ మాట్లాడుతూ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అసలైన సిక్కులర్ నాయకుడని ముస్లింల అభ్యున్నతి కోసం కృషి చేశాడని అన్నారు అనంతరం ఆయన నివాసానికి వెళ్లి పూలమాలలతో చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన కుమారుడు సర్వోత్తమ్ రెడ్డికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని భగవంతుని వేడుకున్నారు. తుంగతుర్తి లోని ముస్లింల స్మశాన వాటిక కోసం తన సొంత స్థలాన్ని కేటాయించారని అదేవిధంగా ఈద్గా నిర్మాణం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఎండి జాన్, ఉస్మాన్, అన్వర్, రహీం, యాకూబ్, మన్సూర్ అలీ, ఎండి జానీ తో పాటు పలువురు ముస్లిం నాయకులు సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ పాల్గొన్నారు.

# దామోదర్రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు.

## మండల నాయకులు వడ్లకొండ వెంకన్న

**నాగారం,అక్టోబర్ 10 ప్రజా జ్యోతి.**

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు.శుక్రవారం పస్తాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తుంగతుర్తిలోని దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఇంటికి వెళ్లి అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిచారు. అనంతరం దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తంరెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వడ్లకొండ వెంకన్న,మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోగుల విక్రమ్, మద్దెల భద్రయ్య,కాంగ్రెస్




పార్టీ సీనియర్ నాయకులు మొగలగాని వెంకటయ్య, కడారి వీరాస్వామి,కాంగ్రెస్ నాయకులు బొజ్జ మురళి, లోడే రవి,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వడ్లకొండ మనోజ్, పాల్గొన్నారు.

# బీసీలను కాంగ్రెస్, బిజెపి నమ్మించి మోసం చేశాయి

## -కె.వి.కె రైతు మిత్ర సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి పుల్లారావు

**అనంతగిరి ,అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):**



బీసీలను కాంగ్రెస్,బీజేపీలు నమ్మించి మోసం చేశారని కె వి కె రైతు మిత్ర జిల్లా ప్రధాన కార్యదర్శి,బీసీ నాయకులు సుంకరి పుల్లారావు ఓ ప్రకటన ద్వారా అన్నారు.జీవో 9 పై హైకోర్టు స్టే విధించడంను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.బీసీల పై కుట్రతోనే రేవంత్ సర్కార్ ఆగ మేఘాల మీద షేడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు.బీసీ రిజర్వేషన్ల విషయం రేవంత్ రెడ్డి సర్కారుతో పాటు కేంద్రంలోని పెద్దలకు ఈ విషయం ముందే తెలుసని అయినా కావాలనే బీసీ రిజర్వేషన్ పేరుతో ఈ జీవో తెచ్చి వారికి అన్యాయం చేశారని ఎద్దేవా చేశారు.ప్రతిపక్ష నా యకులపై కేసులు పెట్టేందుకు గవర్నర్ సంతకాలకు ముందున్న కాంగ్రెస్ నాయకులు బీసీ బిల్లు పై ఎందుకు సంతకాలు చేయించ లేదని ప్రశ్నించారు.ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్న కేంద్రంతో బీసీ నాదంపై ఒత్తిడి ఎందుకు చేయలేదని నిలదీశారు.బీసీలకు జరిగిన మోసాన్ని ఆయన ఖండించారు.

# ఘనంగా మైనారిటీ యువ నాయకుడు వసీమ్ జన్మదిన వేడుకలు

**భువనగిరి,అక్టోబర్ 10**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణ మైనారిటీ యువ నాయకుడు ఎండీ వసీమ్ జన్మదిన వేడుకలను,మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పూల మాల శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరి కష్ట సుఖాల్లో పాలు



పంచుకొనే మంచి మనసున్న మైనారిటీ నాయకుడు ఎండీ వసీమ్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని దీవించారు.అలాగే ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ ఎండీ అజీమ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ ఆబెద్ అలీ,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎండీ ఇస్తియాక్ అహ్మద్,బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి నాయకులు,ఎండీ అంజద్ ఎండీ అసద్,మోత్కుపల్లి అజయ్ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకలు





**హాలియా,అక్టోబర్10(ప్రజా జ్యోతి) :**

నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని అలీనగర్ నుంచి హాలియా రామాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం కార్యకర్తలు నాయకులు రక్తదాన శిబిరం నిర్వహించారు. జన్మదినం సందర్భంగా మొక్కను నాటారు.అభిమానుల మధ్య కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఆధార అభిమానాలతో విచ్చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు ప్రజాప్రతినిధులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు,పిడిగంనాగయ్య, మాజీ ఎంపీపీ సుందర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు వద్దే సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కామెల్ల జానయ్య మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు,పొదిల శ్రీనివాస్,సైదాచారి,ఎల్లయ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దగ్ధం

**మునుగోడు, అక్టోబర్, 10, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా దగ్గర బిసి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి దిష్టిబొమ్మ దగ్ధంచేశారు అనంతరం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బూడిద లింగయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కింది నుంచి పై కోర్టుల వరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదనిఆరోపించారు.బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ ఆమోదించి ఉంటే ఈరోజు రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే వచ్చేది అవకాశం లేదని బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం ఎందుకు బాధ్యత తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నప్పటికీ బిజెపి నేతలు బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారాని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నర్ను కలిసి ఉంటే గవర్నర్ సానుకూల నిర్ణయం తీసుకునే వారనీ, బిజెపి ఇదేమి చేయకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని అనడం సిగ్గుచేటు బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని ఒక పార్టీపై ఇంకొక పార్టీ నెట్టు వేసుకుంటూ బీసీలను బలి పశువులు చేశారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిదమల్లికార్జున్ యాదవ్, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న తోట నరసింహా చారి యువజన సంఘం కార్యదర్శి అనగంటి కృష్ణ,సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి,ఈదులకంటి కైలాసం, వెంకన్న, మాలిగా యాదయ్య,బొడ్డు నాగరాజు,జిట్టగొని యాదయ్య,నేరటి మల్లేష్ యాదవ్,మంటిపెల్లి లక్ష్మణ్, జనిగల ముత్యాలు, బొల్లం సైదులు, బీసం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది రావొద్దు...! -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## రైస్ మిల్లర్స్, వ్యవసాయ అధికారులతో సమావేశం

**మిర్యాలగూడ, అక్టోబర్ 10,( ప్రజాజ్యోతి ):**



రాబోవు ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా తగు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులను రైస్ మిల్లర్స్ ను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) కోరారు. పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ అధికారులు, రైస్ మిల్లర్స్ లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈసారి ఖరీఫ్ సీజన్లో ఎక్కువ విస్తీర్ణంలో వరి సాగు చేయడంతో గతంలో కంటే ధాన్యం అధికంగా దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. దీనికి అనుగుణంగా రైస్ మిల్లర్స్ వ్యవసాయ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసిన మిల్లర్స్ పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అండగా ఉండాలని ఆదేశించారు. భారతదేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మిర్యాలగూడ నియోజకవర్గం విరాజిల్లుతుందని, దానికి తగ్గట్టుగానే మిల్లర్స్ వ్యవసాయ అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఇన్చార్జి ఏడిఈ ధీరావత్ సైదా నాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, ఉపాధ్యక్షుడు గోళ్ళ రామశేఖర్, సహాయ కార్యదర్శి పోలిశెట్టి ధనంజయ, కోశాధికారి గందె రాము తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం ద్వారా జ్ఞానం పొందాలి- ధ్యాన గురువు పుల లత





**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)**

ప్రతి ఒక్కరూ నిత్యం ధ్యానం చేసి తద్వారా జ్ఞానం పొందాలని ధ్యాన గురువు పుల లత కోరారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని మార్కండేయ దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరి పిరమిడ్ ధ్యాన మందిరం 14వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్లు పూల రాజేశ్వర్, కేశవరాజు, లక్ష్మీ, పద్మశాలి పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు రుద్ర పాండురంగ శాస్త్రి, మార్కండేయ దేవస్థానం చైర్మన్ డాక్టర్ సీత సత్యనారాయణ, శంకర్ స్వామి, నాగేశ్వర్, ప్రభాకర్ రెడ్డి, తండ వెంకటేశం, శెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మైనారిటీ బాలుర రెసిడెన్సియల్ పాఠశాలను ఆకస్మిఖంగా తనిఖీ

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కు షో కాజ్ నోటీస్ జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఎస్ ఎల్ బి సి కాలని తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కు షో కాజ్ నోటీస్ జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎస్ ఎల్ బి సి కాలనీలో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్సియల్ పాఠశాలను ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ప్రిన్సిపాల్ వేణు గోపాల్ పాఠశాల సమయంలో భోజనం కోసం బయటకు వెళ్లడం జరిగింది. అయితే నిబంధనల ప్రకారం రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వసతి గృహం ఆవరణలోనే భోజనం చేయాలని నియమం ఉన్నప్పటికీ, ఆయన దానిని ఉల్లంఘించారు. దీంతోపాటు, పాఠశాల భవనం, ఆవరణ అపరిశుభ్రమైన స్థితిలో, సరైన నిర్వహణ లేని పరిస్థితులలో ఉండటంతో పాటు, ప్రధాన పరిపాలనా బాధ్యతలను నిర్వర్తించడంలో ప్రిన్సిపాల్ విఫలమైనట్లు కలెక్టర్ గుర్తించారు. అంతేకాక కొందరు ఉపాధ్యాయులు సైతం పాఠశాల సమయంలో ఎలాంటి అనుమతి లేకుండా గైర్హాజరు అయినట్లు కలెక్టర్ గుర్తించారు. ?పై లోపాలన్నీ ప్రిన్సిపాల్ విధులలో తీవ్రమైన అలసత్వాన్ని,పర్యవేక్షణ లోపాన్ని, క్రమశిక్షణారాహిత్యాన్ని సూచిస్తున్నాయని, ఇది ప్రభుత్వ నియంత్రణలో నడిచే ఒక రెసిడెన్షియల్ సంస్థకు ఆమోదయోగ్యం కాదని పేర్కొంటూ జిల్లా కలెక్టర్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కు షో కాజ్ నోటీస్ జారీ చేశారు. షో కాజ్ నోటీస్ కు (3)రోజుల్లో సరైన వివరణ ఇవ్వాలని లేదంటే క్రమ శిక్షణా చర్యలు తీసుకొంటామని కలెక్టర్ తెలిపారు.

# ఎమ్మెల్యే కుంభం సమక్షంలో బిఆరెఎస్ నాయకులు చేరిక

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)**

మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన బిఆరెఎస్ పార్టీ నాయకులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయకులు పావిరాల మహేందర్ లత యాదవ్, బలరాం యాదవ్, దయాకర్ యాదవ్, శ్రీను యాదవ్,బందారపు రాజశేఖర్ గౌడ్, కందాల వంశీకి ఎమ్మెల్యే కుంభం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి



ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ఉడుతల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డికి ఘన సన్మానం

**నాంపల్లి, అక్టోబర్,10(ప్రజా జ్యోతి):**

శుక్రవారం నాంపల్లి మండల సిపిఐ నాయకులు కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన సధర్భంగా హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.అదేవిదంగా సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ రత్నాకర్ రావు కి ఆరోగ్యం క్షీణించినందున వారిని పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి, మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనంపాట జగన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళి కృష్ణ, సహాయ కార్యదర్శి నేతాల రాజు, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, మండల నాయకులు మోగుదాల సైదమ్మ, పల్లెటి దశరథ, బుషిపాక ప్రశాంత్, బుషిపాక యాదయ్య, నేతాల నరేష్, సుంకశాల రాములు, పొదిళ్ల తిరుమలేష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# హైకోర్టు స్టే పై నిరసన,బీసీ రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టిబొమ్మ దగ్ధం

**మిర్యాలగూడ, అక్టోబర్ 10,( ప్రజాజ్యోతి ):**

బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుండా హైకోర్టు స్టే ఇచ్చిందని,మాకురావలసిన వాటా రానీయకుండా రిజర్వేషన్ వ్యతిరేకులు కుట్రలు పన్నుతున్నారని నిరసిస్తూ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజు చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో 60 శాతానికి పైగా ఉన్నటువంటి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుంటే ఓర్వలేక కొంతమంది రెడ్డి జాగృతి సంస్థకు చెందినటువంటి నాయకులు హైకోర్టుకు వెళ్లి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడం సిగ్గుచేటని అన్నారు. రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఇప్పటికైనా బీసీలు అంతా ఐక్యంగా ఉండి రాజ్యాధికారం దిశగా కృషి చేయాలన్నారు.ఐక్యంగా ఉండకపోతే భవిష్యత్తులో బీసీలువెనుకబడిపోతారని అన్నారు. రిజర్వేషన్ వ్యతిరేకులని గ్రామాలలో తిరగనీయకుండా తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన




సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ జేఏసీ నియోజకవర్గం అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్, బీసీ యువజన సంఘం నాయకులు జానపాటి రవి రజక, గుండెపూరి సత్యనారాయణ రజక, బంటు సత్యచంద్ర ముదిరాజ్, చాకలి బాలయ్య, పిట్టల శ్రీనివాస్, ఘంటా రాంబాబు యాదవ్, బంటు సైదులు ముదిరాజ్, భాషం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంధు విజయవంతం

## బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్




**నల్గొండ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు పెంచి తెచ్చిన జీవో నెంబర్ 9పై బీసీ వ్యతిరేక శక్తులు హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చి రిజర్వేషన్లను అడ్డుకున్నందుకు నిరసనగా శుక్రవారం బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా విద్యా సంస్థల బందుకు పిలుపునిచ్చి బందును విజయవంతం చేయడం జరిగిందని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ అన్నారు. ఈ సందర్భంగా కట్టెకోలు దీపేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్లి జీవో నెంబర్ 9ని గవర్నర్ చేత ఆమోదింప చేసి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్లో చేర్పించితే ఈరోజు బీసీ రిజర్వేషన్ల జీవోకి న్యాయ పరమైన అవరోధాలు ఎదురయ్యేవి కావన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిన వెంటనే హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చి అడ్డుకున్న ఆధిపత్య శక్తులను యావత్ బీసీ సమాజం రాజకీయ సమాధి చేస్తారన్నారు. బందుకు సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు, బీసీ యువజన సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, నల్గొండ పట్టణ అధ్యక్షుడు విశ్వనాధుల శివకుమార్, నిరుద్యోగ జేఏసీ జిల్లా నాయకులు పాల్వాయి రవి, జిల్లెపల్లి సాయి, బంగారు రవివర్మ, కొడదల శంకర్, బద్దం రమేష్ గౌడ్, పినపరాల వెంకటేష్, మురళి, లింగుస్వామి, విజయ్ కుమార్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## రైతులు నాణ్యత పరిణామాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి

## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

## ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాల తో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**





ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాల తో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులతో కోరారు. శుక్రవారం ఆమె నకిరేకల్ మండలం తాటికల్, నల్గొండ మండలం అర్జాలబావి ల లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. రైతులు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని తీసుకురావాలని, తేమ తాలు, తరుగు, చెత్త, చెదారం వంటివి లేకుండా పూర్తి నాణ్యతతో తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వరికి క్వింటాల్ కు 2389



/- రూపాయల మద్దతు ధర ప్రకటించిందని, ఈ ధరను పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు తీసుకొచ్చిన పరిశీలించి తూర్పార బట్టించి, తేమ ,తాలు లేకుండా చూసుకోవాలని, నాణ్యతతో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి పత్యానాయక్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, తదితరులు ఉన్నారు.

# దొంతగని సైదులు మృతి బాధాకరం

## మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్

మునగాల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):

మునగాల మండల పరిధిలోని నేలమర్రి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త దొంతగాని సైదులు అనారోగ్య కారణాలతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ వారి పార్ధివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ దొంతగాని సైదులు మరణవార్త తీవ్రంగా కలచివేసిందని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గం సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ మునగాల మండల అధ్యక్షుడు తొగరు రమేష్, ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి ,కోల ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.



# బీసీలను మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

## కోదాడ నియోజకవర్గ బీసీ యువజన సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్



**మునగాల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):**

తెలంగాణలో బీసీలను మోసం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తున్నారని కోదాడ నియోజకవర్గ బీసీ యువజన సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో 15 శాతం ఉన్న ఓసీ కు ఎన్నికల్లో 25 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పటికీ బీసీ రిజర్వేషన్ల పై కోర్టుకి వెళ్ళడం ఎంతవరకు సమంజసం అన్నారు. తెలంగాణలో బీసీలు 56 శాతం మంది జనాభా ఉండి ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. ఉద్యోగాల్లో కూడా మా వాటా మాకు వచ్చేలా ఉద్యమం చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు , స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయని దీనికి ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధతే అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీనే రెడ్డి సంఘం వాళ్ళతో కోర్టు లో కేసు వేయించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుంచి తప్పుడు వ్యాఖ్యలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఆరు గ్యారెంటీలు అమలు వంద రోజులని చెప్పి నేటికి రెండు సంవత్సరాలు కావస్తున్న అమలు కాలేదన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్టీ పరంగనైన బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ నెల 14 న నిర్వహించే రాష్ట్ర వ్యాప్త బందుకు అన్ని పార్టీలు మద్దతు తెలపాలన్నారు.

# రోడ్డు ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు వినతి



**మునగాల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):**

తమ వీధి రోడ్డు ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని తమ కాలనీ రోడ్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించి సిసి రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ మునగాల గ్రామపంచాయతీ పరిధిలోని 4వ వార్డుకు చెందిన కాలనీవాసులు శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ సరిత కు మరియు మునగాల గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ పూర్వకాలం నుండి ప్రధాన రహదారి వెంట పద్మావతి మహిళా పార్కు నందు చెరువు కట్ట నుండి నాగులమ్మ గుడికి వెళ్లే బజారు వరకు వరద నీరు వెళ్లేందుకు అలుగు కాలువ ఉండేదని కాలక్రమేనా నివాసాలు పెరగడంతో అలుగు కాలువపై బజారు ఏర్పడిందని , ఇట్టి అలుగు కాలువను కొంతమంది ఆక్రమించుకొని స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకోవడంతో, తమ వీధి ప్రజలు నిత్యం రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, రైతులు ట్రాక్టర్ పై ధాన్యం మరియు పశువులకు గడ్డి మేత తెచ్చుకునేందుకు కూడా ఇబ్బంది పడవలసి వస్తుందని, కావున తక్షణమే అధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన చెరువు కాలువ హద్దులను వెలికి తీసి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని తమ యొక్క వీధి ప్రజలకు శాశ్వతంగా రోడ్డు సమస్యను పరిష్కరించి అట్టి రోడ్డుపై సిసి రోడ్డు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తంగెళ్ల యాదగిరి, తంగేళ్ల సాంబశివరావు, బత్తిని సూరి,తంగెళ్లనవీన్, తంగెళ ్లఅజయ్, గుంటిపెల్లి పవన్, వెంకన్న, నాగేశ్వరరావు, జి శివ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.

నడిగూడెం, అక్టోబర్ 10 ,ప్రజా జ్యోతి:
మృతుల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని కోదాడ ఎమ్మెల్యే నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిని రవీందర్ రెడ్డి , బృందావనపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ మండవ అంతయ్య లు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల లేచి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రవీందర్ రెడ్డి, అంతయ్య ల మరణం చాలా బాధాకరమని అన్నారు.వారు గ్రామాల్లో పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేశారని వారి సేవలను గుర్తు చేశారు.వారి కుటుంబాలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరు తిరుపతమ్మ సుధీర్, మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కుటుంబ సభ్యులు,ఇరు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.



# ఘనంగా సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

## పాలదర్శక పాలనకు సమాచార హక్కు చట్టం పాశుపతాస్త్రం

## అధికార యంత్రాంగాలలో బాధ్యతను, పారదర్శకత్వం పెంచేందుకు సమాచార హక్కు చట్టం బాగా ఉపయోగపడుతుంది

## ఇన్చార్జి డిఆర్ఓ, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి

**నల్గొండ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: పాలదర్శక పాలనకు సమాచార హక్కు చట్టం పాశుపతాస్త్రం అని




ఇన్చార్జి డిఆర్ఓ, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి అన్నారు. ఈ నెల 5 నుండి 12 వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలు భాగంగా శుక్రవారం డిఆర్ఓ ఛాంబర్ లో నిర్వహించిన సమాచార హక్కు చట్టం వారోత్సవాలకు ఆయన






ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార యంత్రాంగాలలో బాధ్యతను, పారదర్శకత్వం పెంచేందుకు సమాచార హక్కు చట్టం బాగా ఉపయోగపడుతుందని అన్నారు. పౌరులు వారికి అవసరమైన సమాచారాన్ని 30 రోజుల్లో సమాచార హక్కు చట్టం కింద పొందవచ్చు అని తెలిపారు. జిల్లాలోని అధికారులు అందరూ సమాచార చట్టం నియమ నిబంధనల ప్రకారం పౌరులు కోరిన సమాచారాన్ని ఇచ్చి పౌరులకు సహకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తహసిల్దార్లు, సమాచార హక్కు చట్టం సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

